సుగుణకు డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 28 : ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగంలో ఎ. సుగుణ డాక్టరేట్ సాధించారు. డాక్టర్ కె. పద్మావతి పర్యవేక్షణలో ' తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర – సామాజిక పరిశీలన ' అంశంపై పరిశోధన పూర్తి చేశారు. పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆమె నాగర్‌కర్నూల్, తెలకపల్లి మండలం, కమ్మారెడ్డిపల్లికి చెందినవారు.

నేడు డయల్ యువర్ ఆర్ఎం

మారేడ్‌పల్లి : సికింద్రాబాద్ రీజియన్ పరిధిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 28న (శనివారం) సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు 'డయల్ యువర్ ఆర్ఎం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్ఎం ఖుస్రోషా ఖాన్ తెలిపారు. ప్రయాణికులు డయల్ యువర్ ఆర్ఎం నంబర్ 99599 00808, కంటోన్మెంట్ డిపో 9959226143, హెచ్‌సీయూ 9959226132, జీడిమెట్ల 99592 26150, మేడ్చల్ 99592 26152, మియాపూర్ 99592 26420, చెంగిచెర్ల 7893088433, హకీంపేట్ 99 59226144, కుషాయిగూడ 99592 26145, ఉప్పల్ 9959226140 ను సంప్రదించాలని కోరారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



కల్యాణలక్ష్మి ఆర్థిక సహాయం చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఎల్వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని

బేగంపేట్ జూన్ 28 : పేదింటి ఆడపడుచుల పెండ్లికి కల్యాణలక్ష్మి వరమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయం వద్ద బేగంపేట్ డివిజన్‌కు చెందిన 13 మందికి మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ.. పేద మధ్య తరగతి కుటుంబాలు తమ ఇంటి ఆడబిడ్డ పెండ్లి కోసం పడుతున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోని నాటి సీఎం కేసీఆర్ ఈ పథకాలను ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పథకాలకు అర్హులైన వారు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి, నాయకులు శ్రీహరి, ఆరీఫ్, శేఖర్‌ముదిరాజ్, ఆకుల హరి కృష్ణ, అరుణగౌడ్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందించే ఆర్థిక సహాయాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోని మెరుగైన వైద్య సేవలు పొందాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయం వద్ద ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయ పత్రాలు (ఎల్వోసీ) అందజేశారు. బేగంపేట్‌కు చెందిన లక్ష్మి చికిత్స కోసం లక్ష యాభైవేలు మంజూరు కాగా ఆమె కుటుంబ సభ్యులకు, రాంగోపాల్‌పేట్ డివిజన్‌కు చెందిన అభిషేక్ అనే బాలుడికి వైద్యం కోసం మంజూరైన రూ.50 వేల ఎల్వోసీని బాలుడి తండ్రి గణేశ్‌కు ఈ సందర్భంగా అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోనాలకు నిధులు విడుదల చేయాలి



జడ్సీ రవికిరణ్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న నాయకులు

సికింద్రాబాద్,జూన్ 28 : జూలైలో జరగనున్న బోనాలను పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌కు రూ.3 కోట్ల చొప్పున రూ.15 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలని లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు శుక్రవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతి పత్రం సమర్పించారు.. అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో జడీని కలిశారు. ఆయా డివిజన్లలోని ఆలయాల పరిసర ప్రాంతాల్లో వర్షాలకు రోడ్లు పాడయిపోయాయని, తక్షణమే నిధుల ను కేటాయించి పనులను త్వరగా చేపటేందుకు కిందిస్థాయి అధికారులకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం దేవాదాయ శాఖ ద్వారా నగరంలోని ఆలయాలకు ఆర్థిక సహాయం నిమిత్తం రూ.20 కోట్లు కేటాయించిదని, , జీహెచ్ఎంసీ తరపున కూడా నిధులు కేటాయిస్తే ఉత్సవాలు ఘనంగా జరుపుకోవచ్చని తెలిపారు. ప్రతి ఆలయం వద్ద 2 రోజుల ముందు నుంచి తాత్కాలిక లైటింగ్ ఏర్పాటు చేయాలని పవన్ కోరారు. కార్యక్రమంలో శైలేందర్, కృష్ణ ముదిరాజ్, రవీందర్ సాగర్ పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్.. ఏర్పాటు చేయాలి

మారేడ్‌పల్లి, జూన్ 28 : కంటోన్మెంట్ ఐదోవార్డు కాకాగూడ బస్తీలోని కమ్యూనిటీ హాల్‌లో ఆధార్‌కార్డు సెంటర్‌ను ఏర్పాటు చేయాలని తిరుమలగిరి పోస్టుఆఫీస్ సూపరింటెండెంట్ సంపత్‌రెడ్డికి శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల సతీశ్ వినతిపత్రం అందజేశారు. స్థానికంగా సెంటర్ లేకపోవడంతో విద్యార్థులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కొత్త ఆధార్ నమోదుతో పాటు, బయోమెట్రిక్‌తో పాటు ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి అవకాశం కల్పించాలని రావుల సతీశ్ కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

నిధుల మంజూరు కోసం దరఖాస్తుల స్వీకరణ

అడ్డగుట్ట, జూన్ 28 : బోనాల నేపథ్యంలో పండుగ నిధుల మంజూరు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత రమేశ్ తెలిపారు. శుక్రవారం కార్పొరేటర్ కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

రోడ్డు వేయాలని జడ్సీకి వినతి

బన్సీలాల్‌పేట్, జూన్ 28 : చాచానెహ్రూనగర్‌లో అంతర్గత వీధుల్లో సీసీ రోడ్లు వేయాలని కోరుతూ బీజేపీ నాయకులు శుక్రవారం సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బీజేపీ సికింద్రాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎస్.రాజు రోడ్ల దుస్థితిని వివరించారు. స్పందించిన జడ్సీ వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రాజు తెలిపారు. కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఉమేశ్, నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, కే.కృష్ణ, సెల్వరాజ్, మహేశ్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

బేగంపేట్, జూన్ 28 : ఉజ్జయినీ మహంకాళి బోనాలు సమీస్తున్న తరుణంలో రాంగోపాల్‌పేట్‌లో పెండింగ్ పనులను వేగవంతం చేయాలని కార్పొరేటర్ చీర సుచిత్ర బేగంపేట్ జీహెచ్ఎంసీ సర్కిల్ ఉప కమిషనర్ సమ్మయ్యను కోరారు. శుక్రవారం ఉప కమిషనర్ సమ్మయ్య, ఈఈ సుదర్శన్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, డీఈ సంతోష్‌లతో కార్పొరేటర్ సుచిత్ర వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో నాయకులు చీర శ్రీకాంత్ పాల్గొన్నారు.

పీవీ..అపర చాణక్యుడు



మారేడ్‌పల్లి : తెలంగాణ భవన్‌లో శుక్రవారం జరిగిన పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా రెజిమెంటల్ బజార్‌కు చెందిన జీహెచ్ఎంసీ మాజీ కో– ఆప్షన్ సభ్యుడు సీఎన్. నర్సింహ ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు

అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు



సలీమ్‌ను సన్మానించిన డాక్టర్ రాజారావు, ప్రొఫెసర్ కృపాల్ సింగ్

బన్సీలాల్‌పేట్, జూన్ 28 : మార్చురీ టెక్నిషియన్‌గా అంకితభావంతో పనిచేసిన మహమ్మద్ సలీమ్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. గాంధీ దవాఖానలోని ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ విభాగంలో ఆయనకు వీడ్కోలు సభ నిర్వహించి, సన్మానించారు. 32 ఏండ్ల పాటుగా 60 వేలకు పైగా పోస్ట్‌మార్టంలను నిర్వహించారని ఫోరెన్సిక్ విభాగం హెచ్ఓడీ ప్రొఫెసర్ కృపాల్ సింగ్ అన్నారు. ముఖ్యఅతిథిగా గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు హాజరై సలీమ్‌ను సన్మానించారు. సలీమ్ ట్రైనీ ఐపీఎస్, జుడిషియల్ స్టాఫ్‌కి సహనంతో శవపరీక్ష, మరణానికి కారణాలను వివరించేవాడన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ లావణ్య కౌశల్, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంబీఎఫ్ సస్పెండ్ ఫండ్ చెక్కు అందజేత

చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను చెక్కును అందజేస్తున్న సొసైటీ అధ్యక్షుడు చిలుకు స్వామి, ఉపాధ్యక్షుడు రామ్మోహన్

మారేడ్‌పల్లి, జూన్ 28 : సౌత్ సెంటర్ రైల్వే ఎంప్లాయీస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం ఉండి మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు పెండింగ్‌లో ఉన్న ఫండ్‌ను అందజేసినట్లు సొసైటీ అధ్యక్షుడు చిలుకు స్వామి తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ కో – ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యుడైన చంద్రశేఖర్ కుటుంబసభ్యులకు ఎంబీఎఫ్ సస్పెండ్ రూ.5,20, 537లను అమౌంట్ చెక్కును శుక్రవారం కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ.. కొన్నేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫండ్‌ను కొత్త బోర్డు నియామకం తర్వాత ప్రత్యేక చర్యలు తీసుకొని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రామ్మోహన్, సభ్యులు పాల్గొన్నారు.

రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 28: ఓయూ పరిధిలోని బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ మెయిన్, మొదటి సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, రెండో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు మెమోలను మూడు వారాల తర్వాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, వచ్చే నెల 4 లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుంతో వచ్చే 6 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 4 లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చన్నారు.

బీఈడీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని బీఈడీ కోర్సు పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును వచ్చే నెల 22 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుంతో 25 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను ఆగస్టు, సెప్టెంబర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. వివరాలకు వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చన్నారు.

ఎంసీఏ పరీక్షా ఫలితాల విడుదల

ఓయూ పరిధిలోని ఎంసీఏ కోర్సు పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఎంసీఏ (సీబీసీఎస్) (రెండేండ్ల కోర్సు) సెమిస్టర్, ఎంసీఏ (సీడీఈ) (సీబీసీఎస్) రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఫలితాల కోసం www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఎఫ్ఏ (అప్లైడ్ ఆర్ట్స్, ఫొటోగ్రఫీ, పెయింటింగ్) కోర్సుల రెండు, మూడు, నాలుగు, ఆరు, ఎనిమిదో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 4 నుంచి, బీ ఫార్మసీ (పీసీఐ) ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 9వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల వివరాలను వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

పూర్తిస్థాయిలో పార్కుల అభివృద్ధి



మారేడ్‌పల్లి నెహ్రూనగర్ పార్కులో మొక్కలను నాటిన ఎమ్మెల్యే శ్రీ గణేశ్, పాల్గొన్న మార్నింగ్ వాకర్స్, సీనియర్ సిటిజన్స్

మారేడ్‌పల్లి, జూన్ 28 : కంటోన్మెంట్‌లోని పార్కులను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ అన్నారు. శుక్రవారం నెహ్రూనగర్ పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో సమావేశమై మార్నింగ్ వాకర్స్, సీనియర్ సిటిజన్స్‌తో కలిసి మొక్కలు నాటారు. సమీపంలో ఉన్న కుస్తీ పోటీ శిక్షణ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో ఆసరా రూం ఏర్పాటు, నీటి సదుపాయం, సీసీ కెమెరాలు, చిల్డ్రన్ పార్కు సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్కులో మార్నింగ్ వాకర్స్, సీనియర్ సిటిజన్స్‌ను కలిశాని, తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ఎమ్మెల్యే తెలిపారు. నిధులు మంజూరు చేయించి సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్రినాథ్ యాదవ్ ,సి. కృష్ణ యాదవ్, శ్యాంసుందర్‌రెడ్డి, సదానంద్ గౌడ్, సంతోష్ యాదవ్, వినోద్, జీహెచ్ ఎంసీ ఏఈ రవీందర్ పాల్గొన్నారు.

ఎల్. శంకర్‌నగర్‌లో పర్యటన ..

ఎల్. శంకర్‌నగర్ బస్తీలో శుక్రవారం ఎమ్మెల్యే శ్రీ గణేశ్ పర్యటించారు. డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో మాట్లాడారు. నాలా ప్రాంతాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని వాననీరు సాఫీగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ నీరు రోడ్లపై నిలువకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైతే నూతన పైపులైన్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బస్తీ వాసులు గిరిధర్, శంకరమ్మ, రాజన్న, పూలమ్మ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

బొల్లారం : బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీ గణేశ్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

బొల్లారం,జూన్ 28 : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ అన్నారు. శుక్రవారం రెండో వార్డు పరిధిలోని శ్రీలంక బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. బస్తీవాసులు రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జీహెచ్ఎంసీ మాజీ కో – ఆప్షన్ సభ్యుడు సీఎన్. నర్సింహ ముదిరాజ్, తదితరులు

- మారేడ్‌పల్లి

పోరాటానికి మద్దతు

మోతిలాల్‌ను పరామర్శించిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్

బన్సీలాల్‌పేట్, జూన్ 28 : నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతిలాల్ నాయక్ సికింద్రాబాద్ గాంధీ దవాఖానలో అయిదో రోజుకి చేరుకున్నది. ఈ నేపథ్యంలో ఆయనను బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ మహిళా నేత దాసరి ఉష, సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్, జనసేన గిరిజన విభాగం అధ్యక్షుడు సంపత్ నాయక్ శుక్రవారం మోతిలాల్ నాయక్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. మోతిలాల్ నాయక్ చేస్తున్న న్యాయ పోరాటానికి తాము మద్దతుగా నిలబడతామన్నారు.

విద్యార్థులకు బుక్స్ పంపిణీ..

అడ్డగుట్ట, జూన్ 28 : కాంగ్రెస్ సికింద్రాబాద్ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని తుకారాంగేట్ ఎమ్‌సీహెచ్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు బుక్స్, స్టేషనరీ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదం భరత్, గంటా రాజు సాగర్, అనంత కృష్ణ, నవీన్, రాము, ప్రభాకర్, సాయి పాల్గొన్నారు.